క్లుప్తంగా

పెసర.. రూ.8,655

నారాయణపేట: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం పెసర క్వింటా ధర రూ.8,655 పలికింది. శనగలు రూ.5,211, ఆముదాలు రూ.5,749, వేరుశనగ గరిష్టంగా రూ.6,500, కనిష్టంగా రూ.3,611, అలసందలు గరిష్టంగా రూ.6,455, కనిష్టంగా రూ.5,800, వడ్లు హంస రూ.1,702, సోనా రూ.2002, ఎర్రకందులు రూ.7,701, తెల్ల కుసుమలు గరిష్టంగా రూ.4,133, కనిష్టంగా రూ.3,879 పలికాయి. పత్తి క్వింటాల్ గరిష్టంగా రూ.7,800, కనిష్టంగా రూ.4,500 పలికింది.

సీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నారాయణపేట రూరల్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సీపీఎస్ క్యాలెండర్, డైరీని గురువారం కలెక్టర్ శ్రీహర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీసీఎస్ సీపీఎస్ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, రాఘవేంద్రాచారిలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెంటనే సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎస్ నాయకులు శంకరప్ప, తిరుపతినాయక్, జహంగీర్, రాకేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

ధన్వాడ: మండలంలోని యంనోనిపల్లి ప్రాథమిక పాఠశాలను గురువారం ఏఎంఓ విద్యాసాగర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలను 12:30 మూయాల్సిన ఉన్నా ఉపాధ్యాయులు 12:15 మూసివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలను సమయానికి ముందే ఎందుకు మూశారో తెలపాలని ఎంఈఓను ఆదేశించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

మరికల్: మండల కేంద్రంలోని హనుమాన్‌వాడలో 20 రోజుల నుంచి తాగునీటి ఎద్దడి నెలకొందని కాలనీ వాసులు గోపి, శేఖర్, రాములు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మహబూబ్‌నగర్ రోడ్డు పక్కన పంచాయతీ బోరు మరమ్మతు రావడంతో 20 రోజుల నుంచి నీటి సరఫరా నిలిచిందన్నారు. పక్క కాలనీకి వెళ్లి తెచ్చుకుంటున్నారని వాపోయారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరా పూర్తిగా నిలిపివేశారన్నారు. వెంటనే పాలకులు స్పందించి హనుమాన్ వాడ, గుండెగేరి కాలనీ ప్రజల దాహార్తిన్ని తీర్చాలని కోరారు.

బ్యాగుల పంపిణీ

మాగనూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో బీపీ, షుగర్ రోగులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాత్రలు, రిపోర్టులు, ఆధార్‌కార్డు ఆరోగ్యానికి సంబంధించిన వస్తువులను భద్రపరిచేందుకు ప్రభుత్వం బ్యాగులను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు యాదమ్మ, మల్లేశ్వరమ్మ, వెంకటేష్‌గౌడ్, అజయ్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేయాలి


నారాయణపేట రూరల్: రేషన్ దుకాణాల్లో 12 రకాల నిత్యావసర సరుకులు అందించాలని పీవైఎల్, పీఓడబ్ల్యూయూ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కోటకొండలో వాల్‌పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. నూతన రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సౌజన్య, సరళ, హన్మంతు, రవి, సాయి పాల్గొన్నారు.

చిన్నారులకు తులాభారం



నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్‌లో గురువారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జట్టి హనుమాన్ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకం, వెండి ఆభరణాలతో అలంకరణ, హారతి తదితర ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా కల్యాణహోమం నిర్వహించారు. పిల్లలను తులాభారం చేసి తూగినంత బంగారం (బెల్లం) కానుకగా ఇవ్వడం ఆనవాయితీ. ఇందులో భాగంగా గురువారం రికార్డు స్థాయిలో 101 మంది చిన్నారులకు తులాభారం చేశారు. అదేవిధంగా నాణేలతో తులాభారం చేసి ఆలయానికి సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

పగిలిన మిషన్ భగీరథ పైపులైన్



కోస్గి: మున్సిపల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లిలో మిషన్ భగీరథ పైపు లైన్ పగిలి తాగునీరు వృథాగా పోతోంది. గ్రామ శివారులోని చెరువు కట్ట పక్కన గల పోచమ్మ ఆలయ సమీపంలో పైపులైన్ పగిలి రెండు రోజులుగా నీరువృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు.



మరికల్ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



మక్తల్‌లో శోభాయాత్రను ప్రారంభిస్తున్న నాయకులు



నారాయణపేటలో..

పవనపుత్రా.. పాహిమాం

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా హనుమాన్ జయంత్యోత్సవాలను గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పూజల్లో భాగంగా పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, క్షీరాభిషేకం, సింధూర తైలాభిషేకం, పుష్పాభిషేకం, పుష్పాలంకరణ, పుష్పార్చనలు, తమలపాకులతో అలకరించి అర్చకులు వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారికి డోలారోహణం చేసి పుర వీధుల గుండా శోభాయాత్రను కనులపండువగా నిర్వహించారు. భగరంగ్‌దళ్, హిందూవాహిని నాయకులు కాషాయజెండాలతో బైక్ ర్యాలీలు నిర్వహించారు.

- జిల్లాకేంద్రంలోని పరిమాళపురంలో భారీ హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయివిజయ్ కాలనీ, గాంధీనగర్ హనుమాన్ మందిర్, సుభాష్‌రోడ్‌లోని భక్త మార్కండేయ స్వామి ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామివారికి విశేష పూజలు చేపట్టి డోలారోహణ చేపట్టారు. శాంతినగర్, మూల హనుమాన్ మందిర్, బాపునగర్ అభయాంజనేయ స్వామి, పళ్ల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
- మక్తల్ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో చిన్న రథాన్ని భక్తులు లాగారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసి శోభయాత్ర ప్రారంభించారు. మక్తల్ మండలంలోని మాద్వార్‌లో కృష్ణానది నుంచి పుష్కర నీటిని తెచ్చి ఆంజనేయస్వామికి పుష్కరస్నానం చేయించారు. పట్టణంలోని డోంగుల అంజనేయస్వామి ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.
- నర్వ ఊరిబయటి ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకం చేసి, భక్తులకు అన్నదానం చేశారు.
- మరికల్ కన్యకాపరమేశ్వరీ ఆలయం నుంచి ప్రధాన రహదారుల గుండా హన్‌మాన్ శోభాయాత్ర నిర్వహించారు.
- కోస్గి పట్టణంలోని తిమ్మన బావి శివాంజనేయ స్వామి, కర్నెకోట, పాతర్లగడ్డ, బీసీ కాలనీ ఆంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మున్నూర్ వీధిలోని తిమ్మనబావి శివాంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా తెలుగు వీధిలోని దండోత్రి ఆంజేయస్వామి ఆలయం వరకు ఊరేగింపు కొనసాగింది. 50 మంది చిన్నారులు హనుమాన్ వేషాధారణతో ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
- మాగనూర్‌లో భక్తులు స్వామివారి పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు.
- మద్దూరు కోట్ల అంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జల్ది అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు.



కోస్గిలో శోభాయాత్రలో హైందవ సోదరులు



నారాయణపేటలో..



పరిమాళపురంలో హనుమాన్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు శ్రీపాద్



ర్యాలీలో ప్రత్యేక యుద్ధ విద్యలు ప్రదర్శిస్తున్న అమ్మాయిలు



జిల్లా కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి డోలారోహణ చేపడుతున్న పద్మశాలి సంఘం సభ్యులు



మాగనూర్‌లో..



మద్దూరులో కోట్ల ఆంజనేయస్వామి జల్దిబిందె ఊరేగింపు



స్వామివారి డోలారోహణలో చిన్నారులు



పళ్ల మూల హనుమాన్ ఆలయం ప్రాంగణంలో..



పళ్ల భక్త బృందంచే భక్తులకు అంబలి వితరణ



కంచుకోటలో..



మక్తల్‌లో..

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



కృష్ణా మండలంలోని కున్సి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

మక్తల్: గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలందరూ భాగస్వాములు కావాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కర్నిస్వామి అన్నారు. గురువారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలో శ్రీరాంనగర్, మారుతినగర్, అంబేడ్కర్‌నగర్, యాదవనగర్‌లో అన్నదానం చేశారు. గ్రామాల్లో బీజేపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, నర్సింహారెడ్డి, విద్యాసాగర్, కనకరాజ్, తిమ్మప్ప, బాబు, జావిద్, రహీంపటేల్, లక్ష్మణ్, శేఖర్ పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్: మండలంలోని సింగారం, జాజాపూర్, అంత్వార్, అభంగాపూర్, ఎక్లాస్‌పూర్, పేరపళ్ల, కోటకొండ గ్రామాల్లో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు సంఘ్ పరివార్ ఏర్పాటుకు కారకులైన శ్యాంప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్‌దయాల్, భరతమాత చిత్రపటాలకు పూజలు చేశారు.

నర్వ: నర్వలో అంబేడ్కర్ కూడలి వద్ద పార్టీ జెండాకు పూజలు నిర్వహించి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మదిరెడ్డి రవీందర్‌రెడ్డి సర్పంచ్ పెద్దింటి సంధ్య, ఉప సర్పంచు నర్సింహారెడ్డి, నాయకులు అయ్యన్న, రైచూర్ శ్రీనివాస్‌రెడ్డి, పెద్ద వెంకట్‌రెడ్డి, నర్సింహాగౌడ్, నాగిరెడ్డి, రాఘవేందర్‌రెడి పాల్గొన్నారు.

ఊట్కూరు: ఊట్కూరు, ఓబులాపూర్ గ్రామాల్లో గురువారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, కుర్వ ఆశప్ప, రమేష్, భరత్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

మాగనూర్: ఒబ్లాపూర్‌లో సర్పంచ్ నారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జయనంద్‌రెడ్డి, కనకరాజ్, మల్లేష్, ఆంజనేయులుగౌడ్, వెంకటయ్య, లింగప్ప, రమేష్ ఉన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ్ కున్సీలో జెండాను ఆవిష్కరించారు. నర్సప్ప, వెంకటేష్, రాఘవేంద్ర ఉన్నారు.

ఘనంగా తిరుమలేశుడి జాతర



మరికల్: మండలంలోని పల్లెగడ్డ సమీపంలో ఉన్న బండకొండ గుట్టపై రెండు బండల మధ్యన వెలిసిన తిరుమలేశుడి జాతర ఉత్సవాలను గురువారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. గ్రామస్తులు స్వామి వారికి దాసంగాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం టీటీడీ భజన మండలి సభ్యులు భజనలు చేశారు.

కనులపండువగా రథోత్సవం

ఊట్కూరు: మండలంలోని పగిడిమారిలోని ఆంజనేయస్వామి ఆలయంలో గురవారం సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. నూతనంగా తయారు చేయించిన 25 అడుగుల రథానికి రంగురంగుల పూలతో అలంకరించి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించి రథాన్ని గ్రామ పురవీధుల్లో భక్తులు లాగారు. వేడుకల్లో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ సులోచనమ్మ, మాజీ సర్పంచ్ బసవరాజుగౌడ్, సుధాకర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాస్, ఎంపీటీసీ జాఫర్, నాయకుల బాల్‌రెడ్డి, అరవింద్‌కుమార్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా పదో తరగతి పరీక్షలు



కోటకొండ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

నారాయణపేట రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేపర్ లీక్‌తో నారాయణపేటలో అధికారులు అప్రమత్తమయ్యారు. గురువారం నిర్వహించిన ఇంగ్లిష్ పరీక్షకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేశారు. ముందస్తుగా అన్ని కేంద్రాల సీఎస్, డీఓలు, ఇన్విజిలేటర్లకు సూచనలు ప్రతీ విద్యార్థిని క్షుణంగా పరిశీలించి లోపలికి అనుమతించారు. జిల్లా వ్యాప్తంగా 38 పరీక్ష కేంద్రాల్లో 7555 విద్యార్థులకు 25మంది గైర్హాజరు కాగా 7530 మంది పరీక్ష రాశారు. డీఈఓ లియాకత్‌అలీ తొమ్మిది, ఫ్లయింగ్ స్క్వాడ్ ఐదు, సిట్టింగ్ స్క్వాడ్ లు ఐదు కేంద్రాలు పరిశీలించారు. అదేవిధంగా భద్రత విషయంలో ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు ప్రత్యక్షంగా కోటకొండ, మద్దూర్‌లోని కేంద్రాలను పరిశీలించి విధుల్లో ఉన్న పోలీసులకు సూచనలు చేశారు.

మాగనూర్: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షలు గురువారం పకడ్బందీగా నిర్వహించారు. విద్యార్థులను తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.

నర్వ: మండల కేంద్రంలని కస్తూర్బా గురుకుల పాఠశాలను ఏఎంఓ విద్యాసాగర్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎఫ్ఏఓ మంజుల, హెచ్ఎం చిన్న భాగ్యమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఈదురు గాలులతో వర్షం

కోస్గి: మండల పరిధిలో బుధవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. ఈఏడాది అంతంత మాత్రంగా ఉన్న మామిడి తోటలు సైతం పలుచోట్ల కాయలు నేలరాలాయి. మీర్జాపూర్, హన్మాన్‌పల్లి, గుండుమాల్, సంపల్లి, పోతిరెడ్డిపల్లిలో మామిడి తోటల్లో కాయలు నేల రాలాయి. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపుల వర్షానికి కొన్నిచోట్ల వరి పంట నేలకొరిగింది. నాచారం, చంద్రవంచ, సర్జఖాన్‌పేట, బోగారం మార్గాల్లో పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి.



మీర్జాపూర్ పరిధిలో నేలరాలిన మామిడి

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నారాయణపేట రూరల్: మండలంలోని బండగొండలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ భీమమ్మ, ఎంపీటీసీ రేణుకలు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు కంటి పరీక్షలు చేయించుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోటకొండ వైద్య బృందం ఏఎన్ఎం ఆశావర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పౌష్టికాహారంతో ఆరోగ్యం

నారాయణపేట: ప్రస్తుత జీవన శైలిలో ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం, వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ ఉమర్ అన్నారు. ఈనెల 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం చిల్డ్రన్ ఆస్పత్రిలో విద్యార్థులతో కలిసి రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, స్టాఫ్ నర్సు సూపరింటెండెంట్ సరోజ, న్యాయవాది నందు నామాజీ, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నారాయణపేట రూరల్: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించాలని తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేర్‌కృష్ణారెడ్డి, నర్సింహా డిమాండ్ చేశారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తపస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కలెక్టరేట్ ముందు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసి కార్యాలయ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. తెలుగు మహాసభల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు పీఈటీ, పండిత్‌లను అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. ఎస్టీఓలో పెండింగ్‌లో ఉన్న అనేక రకాలైన బిల్లులకు మోక్షం కల్పించాలని, టీచర్ల ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెంక్కించాలని విజ్ఞప్తి చేశారు. కేజీబీవీల్లో సమాన పనికి సమాన వేతనం, 317జీఓ బాధిత ఉపాధ్యాయులకు తగిన న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో కిశోర్, బాలరాజు, సీతారాములు, సురేష్, నాగార్జున్‌రెడ్డి, మాణిక్‌ప్రభు, వెంకట్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, రవికుమార్, లక్ష్మణ్, శంకర్‌నాయక్, చిన్ననర్సింహులు, కృష్ణ, సౌభాగ్యలక్ష్మి, విష్ణు, భరత్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న తపస్ నాయకులు

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

నారాయణపేట రూరల్: రాబోవు సాధారణ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేద్దామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాసులు అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తకాపు రతంగపాండురెడ్డితో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటింటికీ కమలం గుర్తులను వేసే ప్రక్రియను ప్రారంభించారు. అంతకుముందు సంఘ్ పరివార్ ఏర్పాటుకు కారకులైన శ్యాంప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్‌దయాల్, భరతమాత చిత్రపటాలకు పూజలు చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. రాబోవు రోజుల్లో కమలం గెలుపును ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రభాకరవర్ధన్, రఘువీర్, నందునామాజి, వెంకట్రాములు, లక్ష్మి, వెంకటయ్య, రఘురామయ్యగౌడ్, బాల్‌రెడ్డి, నాగిరెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.1.50లక్షలు విరాళం

దామరగిద్ద: మండలంలోని క్యాతన్‌పల్లి వీరభద్రేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గాజుల చంద్రయ్య రూ.1.50లక్షలు విరాళంగా అందజేశారు. గురువారం ఆలయంలో దాత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు దాతను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శరణయ్యస్వామి, బసంత్‌రాజ్, లోకేష్, భక్తులు పాల్గొన్నారు.

